స్కూటీపై హోం మంత్రి వనిత ప్రచారం

దేవరపల్లి: ఎన్నికల ప్రచారం అన్నాక.. బైక్ ర్యాలీలు తప్పనిసరి. ఆయా పార్టీలకు జోష్ తేవడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా బిగ్గరగా నినాదాలు ఇస్తూ వందలాది మంది ద్విచక్ర వాహనాలపై రోడ్డుపై రయ్.. రయ్ మంటూ దూసుకుపోతుంటే ఆ సందడే వేరు. పురుష అభ్యర్థులకు తానేమీ తీసిపోనంటూ సాక్షాత్తూ రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత బుధవారం నాటి ఎన్నికల ప్రచార ర్యాలీలో స్కూటీ నడిపారు. మంత్రి వనిత గోపాలపురం అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెంలో ఆమె బుధవారం ప్రచారం నిర్వహించారు. ఇక్కడ నిర్వహించిన ప్రచార ర్యాలీలో ఆమె స్కూటీ నడిపి, పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపారు.



ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న హోం మంత్రి వనిత →

Format C-7

(For political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates. (As per the Commission's directions issued in pursuance of the Order dated13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh Legislative Assembly - 2024**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 48 - Mandapeta
Name of the candidate - THOTA THRIMURTHULU

Sl.No.		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	1.Cr.No.1/97, SCNo. 2/2008 of Draksharama PS,Dr.Ambedkar Konaseema Distrct, Andhrapradesh. 2.Cr.No.128/2024 of MadapetaTown PS, Dr. Ambedkar Konaseema Distrct. 3.Cr.No.101/2024 of Madapeta Rural PS, Dr. Ambedkar Konaseema Distrct.
	b. Case no.	1.SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI ADDL. DISTRICT JUDGE, VISAKHAPATNAM. 2.Cr.No.128/2024 of Madapeta Town PS, Dr. Ambedkar Konaseema Distrct. 3.Cr.No.101/2024 of Madapeta Rural PS, Dr. Ambedkar Konaseema Distrct.
	c. Name of the Court	1.SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI ADDL. DISTRICT JUDGE, VISAKHAPATNAM.
	d. Whether charges have been framed or not (Yes/No)	1. -YES- 2. -NO- UNDER INVESTIGATION 3. -NO- UNDER INVESTIGATION
	e. Date of conviction, if any	Dt. 16th day of April,2024
	f. Details of punishment undergone, if any	1.Candidate/accused is convicted U/s 235(2) Cr.P.C. for the charge U/s. 342 of IPC and Sentenced to Suffer Simple Imprisonment for 6months 2.Accused isalso convicted U/s 506(2) of IPC and Sentenced to Suffer Simple Imprisonment for 6months and also fine amount of Rs.2000/- 3.Accused is also convicted U/s 323R/W. 34 of IPC on two counts and accordingly sentenced to suffer simple Simple Imprisonment for 6months each for two Counts. 4. Accused is also convicted for the charge U/s.3(1)(iii) of SC & ST (POA) ACT, 1989 And accordingly sentenced to Suffer Simple Imprisonment for 18 months and also fine of Rs.20,000/- IDSI for two Months. 5. Accused is also convicted for the charge U/s. 3(1)(x) of SC & ST(POA)Act, 1989 and accordingly Sentenced to Suffer Simple Imprisonment for 18 months and also to pay fine of Rs.20,000/- IDSI For Two Months each. 6. All the sentences warded for the charges under IPC as well as SC&ST (POA) ACT,1989 As Referred above shall run concurrently.
	g. Any other information required to be given	Criminal Appeal No.261/2024 is pending before the Hon'ble A.P.High Court of Judicature.
2	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has done some remarkable work in his constituency for the last 20 years which made him extremely popular in people in around the constituency Seeing his oriented image and more intelligence in performing the social welfare activities in his constituency. As such the YSR Congress party has decided to select him for his party.
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The other candidates if having no without criminal antecedents Could not be selected other than the candidate why because the candidate ThotaThrimurthuluis a fit candidate for MLA to the AP Legislative Assembly. The Selected candidate is young and dynamic and dedicated worker to the YSR Congress party and the case lodged against her is politically motivated and false case is foisted against her and there will be no adverse out come against the alleged the accused.

Name of the Constituency -45 - Razole
Name of the candidate - GOLLAPALLI SURYA RAO

Sl.No.		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	1. u/s 188, 269,270,271 r/w 34 IPC and u/s 2,3,4 APEDCRA 2020 2. u/s 341, 143, 290 r/w 109 IPC
	b. Case no.	1. 251/2020 PS Razole 2. 78/2022 PS Malkipuram
	c. Name of the Court	1. JFCM Court, Razole 2. JFCM Court, Razole
	d. Whether charges have been framed or not (Yes/No)	NO
	e. Date of conviction, if any	Not Applicable
	f. Details of punishment undergone, if any	Not Applicable
	g. Any other information required to be given	Not Applicable
2	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate is an Advocate-_politician and is an Ex-M.L.A and Former Minister & Chairman, Privileges Committee & Member of Legislative Assembly, Razole Constituency, Andhra Pradesh and he did many activities and Social service to the public of Razole during his term as Telugu Desam M.L.A and having good reputation among public in Razole constituency and inspire the administration of Sri Y.S.Jaganmohana Reddy as Chief Minister of A.P, the candidate joined in the YSR party recently.
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The candidate is an Advocate-_politician and is an Ex-M.L.A and Former Minister & Chairman, Privileges Committee & Member of Legislative Assembly, Razole Constituency, Andhra Pradesh and huge following among voter public of Razole Constituency and only two criminal cases were pending against him and the said cases were filed against him only to defame in the public.

Name of the Constituency -43 - Mummidivaram
Name of the candidate - Ponnada Venkata Satish Kumar

Sl.No.		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	u/s 188 r/w 34 of I.P.C.
	b. Case no.	Cr. No. 158/2024
	c. Name of the Court	Judicial First Class Magistrate
	d. Whether charges have been framed or not (Yes/No)	No
	e. Date of conviction, if any	Not Applicable
	f. Details of punishment undergone, if any	Not Applicable
	g. Any other information required to be given	Not Applicable
2	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has an impeccable record in his constituency in serving he poor and serving the society at large, the candidate has been involved in various activities benefiting the society.
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The cases are politically motivated and are at the preliminary stage.

Name of the Constituency -47 KOTHAPETA CONSTITUENCY
Name of the candidate - JAGGIREDDY CHIRALA

Sl.No.		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	1. Secs.143, 341,290,188,109 r/w 149 I.P.C & Sec.32 of Police Act. 2. Secs.188, 290 of IPC and Sec.32 of Police Act.
	b. Case no.	1. F.I.R.No.222/2018, of Ravulapalem P.S. 2. F.I.R.No.135/2019 of Kothapeta P.S.
	c. Name of the Court	1. JFCM, Kothapeta. 2. JFCM Kothapeta.
	d. Whether charges have been framed or not (Yes/No)	Yes
	e. Date of conviction, if any	No
	f. Details of punishment undergone, if any	No
	g. Any other information required to be given	No
2	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has done some remarkable work in this constituency which made him extremely popular among common people. The candidate is known for this public service and is available for common people. Seeing his development-oriented image, the Congress party has decided to field him from this seat.
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The candidate was clearly ahead of all his counterparts candidates in the survey conducted by the party concerned. The cases against candidate are not of heinous nature and have been lodged to malign the popular image of the candidate.

Sd/- **Lella Appi Reddy,**
State General Secretary
Yuvajana Sramika Rythu Congress Party

సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
గురువారం । 2 । మే । 2024



నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం
సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకు వేగేశ్న సూర్యానారాయణరాజు, సీతమ్మ దంపతులు (ఆకివీడు) బుధవారం రూ.లక్ష విరాళం అందజేశారు.



4,650 క్యూసెక్కుల విడుదల
ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి మంగళవారం తూర్పు డెల్టాకు 500, మధ్య డెల్టాకు 800, పశ్చిమ డెల్టాకు 3,350 క్యూసెక్కుల నీటిని వదిలారు. బ్యారేజ్ వద్ద 7.55 అడుగుల నీటిమట్టం ఉంది.

గరిష్టం/కనిష్టం
43.0° / 25.0°

	గరిష్టం	కనిష్టం
రాజమహేంద్రవరం	43.0	28.0
కాకినాడ	32.5	25.0
అమలాపురం	39.0	26.0

న్యూస్‌రీల్

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం
అమలాపురం టౌన్: అమలాపురంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో బుధవారం నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభమయ్యాయి. గత ఫిబ్రవరిలో జరిగిన జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాని విద్యార్థులకు వీటిని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డీఐఈవో వనుము సోమశేఖరరావు మాట్లాడుతూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ నిర్వహించిన ఫస్టియర్ పరీక్షకు 24 మందికి ఆరుగురు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకూ జరిగిన ద్వితీయ సంవత్సర పరీక్షకు 16 మందికి గాను 12 మంది హాజరయ్యారన్నారు.

1,644 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల ఎంపిక
అమలాపురం రూరల్: జిల్లాలోని 1,644 పోలింగ్ కేంద్రాలకు ర్యాండమైజేషన్ విధానంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్లను ఎంపిక చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిగా నిష్పక్షపాతంగా అమలు చేస్తూ, ప్రతి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీరియల్ నంబర్లను కూడా రాజకీయ ప్రతినిధులకు అందజేస్తామని, వాటి ఆధారంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై విచారణ చేయవచ్చునని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 15,31,410 మంది ఓటర్లలో పురుషులు 7,59,104 మంది, మహిళలు 7,72,285 మంది, ఇతరులు 21 మంది ఉన్నారన్నారు. సర్వీస్ ఓటర్లు 25 మంది, 18 – 19 మధ్య వయసున్న ఓటర్లు 17,450 మంది, దివ్యాంగ ఓటర్లు 8,344 మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేశ్వర్ గోయల్, పరదీప్ కుమార్, వ్యయ పరిశీలకులు సుమిత్ దాస్ గుప్తా, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీట్..రైట్..



- పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం
- విద్యాహక్కు చట్టంలో భాగంగా అమలు
- జిల్లా వ్యాప్తంగా 1,439 మందికి లబ్ధి
- మొదటి జాబితా విడుదల చేసిన విద్యాశాఖ

1,439 మంది చిన్నారులకు ఒకటవ తరగతిలో ప్రవేశానికి అవకాశం కల్పించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తూ మొదటి విడత జాబితాను సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు విడుదల చేశారు. మొదటి విడత జాబితా విడుదలతో ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించారు.

రాయవరం: జిల్లాలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థుల ప్రవేశానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు మొదటి విడత చిన్నారుల జాబితాను విద్యాశాఖ విడుదల చేసింది. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇవ్వాలి. దీని ప్రకారం 2022 – 23 విద్యా సంవత్సరంలో 150 పాఠశాలల్లో 135 మందికి ప్రవేశాలు కల్పించగా, గత విద్యా సంవత్సరంలో 295 ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో మూడు విడతల్లో 1,203 మంది పేద విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పించారు. ఇక 2024–25 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిని అనుసరించి 3,115 మంది దరఖాస్తు చేసుకోగా, 2,616 మంది తల్లిదండ్రులు పాఠశాలలను ఆప్షెడ్ చేసుకున్నారు. దాని మొదటి విడత జాబితాను రాష్ట్ర విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు.

మొదట విడతలో 1,439 మంది

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా

జిల్లా వ్యాప్తంగా..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 347 ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం ప్రకారం సీఎస్ఈ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాయి. పాఠశాల విద్యాశాఖ జిల్లాల వారీగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల జాబితాను ఆయా జిల్లాల విద్యాశాఖాధికారులకు గతంలోనే పంపించి, సీఎస్ఈ వెబ్‌పోర్టల్‌లో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టింది. ఐబీ/ఐసీఎస్ఈ/సీబీఎస్ఈ/స్టేట్ సిలబస్‌లు అమలవుతున్న ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. రిజిస్ట్రేషన్ అనంతరం ఆయా పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 25 శాతం సీట్లను ఒకటో తరగతి విద్యార్థులకు కేటాయించాలి. ప్రస్తుతం విడుదల చేసిన మొదటి విడత అడ్మిషన్లలో భాగంగా 398 మంది బీసీ విద్యార్థులు, ఐదుగురు మైనార్టీ, 290 మంది ఓసీ, 723 మంది ఎస్సీ, 23 ఎస్టీ విద్యార్థులకు సీట్లు కేటాయించారు. వీరందరూ ఈనెల 10వ తేదీలోపు ఆయా పాఠశాలలకు వెళ్లి అడ్మిషన్లు తీసుకోవాలి. ఈ విషయాన్ని ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రుల సెల్ ఫోన్లకు విద్యాశాఖాధికారులు సమాచారం పంపించారు.

జాబితా విడుదల



విద్యాహక్కు చట్టం ప్రకారం మొదటి విడత జాబితాను రాష్ట్ర విద్యాశాఖాధికారులు విడుదల చేశారు. గత విద్యా సంవత్సరంలో కూడా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాం. ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు ఈ చట్టంపై అవగాహన ఉంది.

– ఎం.కమలకుమారి, డీఈవో, అమలాపురం

మండలాల వారీగా పాఠశాలల్లో కేటాయించిన సీట్లు

మండలం	బీసీ	మైనార్టీ	ఓసీ	ఎస్సీ	ఎస్టీ	మొత్తం
అయినవిల్లి	16	--	02	27	01	46
ఆలమూరు	13	--	15	35	01	64
అల్లవరం	10	--	04	20	--	34
అమలాపురం	57	02	56	136	05	256
అంబాజీపేట	12	--	06	30	01	49
ఆత్రేయపురం	09	--	09	14	--	32
ఐ.పోలవరం	13	--	12	34	--	59
కె.గంగవరం	03	--	04	03	01	11
కపిలేశ్వరపురం	07	--	06	05	--	18
కాట్రేనికోన	08	--	07	25	03	43
కొత్తపేట	17	--	22	67	02	108
మలికిపురం	15	--	17	17	01	50
మామిడికుదురు	22	02	09	40	01	74
మండపేట	46	01	22	54	01	124
ముమ్మిడివరం	20	--	14	28	02	64
పి.గన్నవరం	10	--	10	25	01	46
రామచంద్రపురం	37	--	27	48	02	114
రావులపాలెం	16	--	19	22	--	57
రాయవరం	17	--	05	15	--	37
రాజోలు	31	--	07	41	01	80
సఖినేటిపల్లి	10	--	15	19	--	44
ఉప్పలగుప్తం	09	--	02	18	--	29

ల్యాండ్ టైటిలింగ్ తెచ్చింది బీజేపీయే

- దానిని దాచిపెట్టి జగన్‌పై చంద్రబాబు విమర్శలు
- ఎంపీ అనురాధ ధ్వజం



అనురాధ, ఎంపీ

అల్లవరం: ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, దానిని దాచిపెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై చంద్రబాబు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ అనురాధ విమర్శించారు. అల్లవరం మండలం మొగళ్లమూరులోని ఎంపీ కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. బీజేపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధించిన 200 పేజీల నివేదికను రూపొందించిందన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ ఆ నిజాన్ని దాచిపెట్టి జగన్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తోందన్నారు. ఇటీవల స్టాంపుల శాఖ తమ డిపార్టుమెంట్‌కు సంబంధించిన సాంకేతికను అభివృద్ధి చేసేందుకు జీవో జారీ చేస్తే, దాన్ని ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో ముడిపెట్టి తమ అనుకూల మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేశారన్నారు. టీడీపీ దుష్ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ఓటమి భయంతోనే చంద్రబాబు ఇదంతా చేస్తున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అన్నారు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చిన బీజేపీని ప్రశ్నించాలని, ఆ పార్టీతో పొత్తును వదులుకోవాలని సవాల్ విసిరారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, ముస్లిం, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

కూటమి కుట్రను ఓటుతో ఎదుర్కొందాం

- వారికి ఓటేస్తే మనకు శిక్షపడినట్టే
- ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు

అమలాపురం టౌన్: ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం నుంచి పుట్టిన ఎన్‌డీఏ కూటమి కుట్రను ఓటు అనే ఆయుధంతో ఎదుర్కొందామని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన బుధవారం అమలాపురంలోని గ్రాండ్ హోటల్‌లో ముస్లిం, క్రైస్తవ సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దేశంలో ముస్లింలు, క్రైస్తవులపై జరుగుతున్న హింసను వారందరూ వ్యతిరేకించారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి కుట్రను ముస్లింలు, క్రైస్తవులు తమకున్న ఓటు అనే ఆయుధంతో ఎదుర్కోవాలన్నారు. సాధ్యం కాని హామీలు ఇచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబును గెలిపిస్తే మనకు మనమే శిక్ష వేసుకున్నట్లేనన్నారు. ముస్లింలు, క్రైస్తవులు తమ హితులకు, బంధువులకు కూటమి కుట్ర సమాచారాన్ని పంపించి అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు హోషయాన్, బిషప్ జార్జి పాపఫ్, గ్రాబియేల్, ముస్లిం ప్రతినిధులు ఇక్బాల్, హఫీజ్, కర్రార్ హుస్సేన్, ఖ్వాజా బాబు, గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుంచే రమణారావు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి గీత తమ అభిప్రాయాలను తెలిపారు.

బీసీల ఆత్మ బంధువు సీఎం జగన్

- వైఎస్సార్ సీపీ పాలనలో శెట్టిబలిజలకు గుర్తింపు
- చెల్లూరు సదస్సులో రాజ్యసభ సభ్యుడు బోస్



చెల్లూరులో జరిగిన శెట్టిబలిజల ఆత్మీయ సదస్సులో సమైక్యతను చాటుతున్న రాజ్యసభ సభ్యుడు బోస్, ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, త్రిమూర్తులు

రాయవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు ఆత్మ బంధువని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. రాయవరం మండల శెట్టిబలిజ సామాజికవర్గ ఆత్మీయ సదస్సు మండలంలోని చెల్లూరులో సర్పంచ్ పాలిక రాఘవ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బోస్ మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీసీల ద్రోహి అన్నారు. బీసీలను న్యాయమూర్తులుగా రాష్ట్రంలో నియమించవద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడన్నారు. ఈ విషయాలను తెలుసుకున్న ఉత్తరాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు తన వద్ద ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసి, చంద్రబాబు రాజకీయ కుతంత్రాలకు విస్తుపోయారన్నారు.

పదవులలో బీసీలకు ప్రాధాన్యం

ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ బీసీలకు అధికంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్రంలో బలహీన వర్గాలకు వైఎస్సార్ సీపీ పాలనలోనే గుర్తింపు లభించిందన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ప్రజలందరిపై ఉందన్నారు. గౌడ, శెట్టిబలిజ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాలిక శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకుడు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన పిల్లి సుభాష్‌చంద్రబోస్‌కు రాజ్యసభ, కుడుపూడి సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు మంత్రి పదవిని కట్టబెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలాగే ప్రస్తుత ఎన్నికల్లో రెండు పార్లమెంట్ స్థానాలు, రెండు అసెంబ్లీ స్థానాల టిక్కెట్లను శెట్టిబలిజలకు ఇవ్వడం అభినందనీయమన్నారు. శెట్టిబలిజ సామాజిక వర్గీయులు ఏకపక్షంగా వైఎస్సార్ సీపీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, మండపేట అసెంబ్లీ అభ్యర్థి తోట త్రిమూర్తులును భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకోవాలన్నారు. అనంతరం బోస్, సూర్యనారాయణరావు, త్రిమూర్తులు, శ్రీనివాస్, బాలకృష్ణ, స్థానిక శెట్టిబలిజ సంఘం నేతలంతా తమ సమైక్యతను చాటారు. సమావేశంలో సర్పంచ్‌లు కడలి పార్వతి, పిల్లి శారద, కాకి కృష్ణవేణి, వాసంశెట్టి వెంకట్రావు, మాజీ ఎంపీపీ రాయుడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వాసంశెట్టి రాధాకృష్ణ, శెట్టిబలిజ సంఘం నాయకులు చోడె వెంకట రమణ, పాలిక గోవిందు, పలివెల రామకృష్ణ, పాలిక శ్రీను, పిల్లి ప్రసాద్, పరంశెట్టి వెంకటరమణ, పిల్లి సుబ్రహ్మణ్యం, కాకి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రచారం.. ముమ్మరం..

- దూసుకుపోతున్న ఫ్యాన్
- వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు అడుగడుగునా ప్రజల ఆదరణ
- రేసులో వెనకబడిన ప్రతిపక్షాలు

సాక్షి అమలాపురం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టం పూర్తయింది. బరిలో నిలిచిన అభ్యర్థులు ఖరారయ్యారు. వారికి గుర్తులు కూడా కేటాయించారు. దీనితో ఎన్నికల మహా సంగ్రామంలో కీలక ఘట్టమైన ప్రచారానికి తెరలేచింది. ఇప్పటికే వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో వెనుకబడి, అసమ్మతి, అసంతృప్తులను బుజ్జగింపులకే అధిక సమయం కేటాయించిన మిత్రపక్షాల అభ్యర్థులు తమ సత్తువనంతా కూడ దీసుకుని ప్రచారం ప్రారంభించారు.

వైఎస్సార్ సీపీలో జోష్

వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతుంది. ఎమ్మెల్యేగా ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ తిరిగి బరిలో నిలిచినవారు కొందరు, కొత్తగా పోటీ పడుతున్నవారు మరికొందరు అభ్యర్థులుగా ఉన్నారు. అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, కొత్తపేట అసెంబ్లీ అభ్యర్థి ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, ముమ్మిడివరం అసెంబ్లీ అభ్యర్థి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, మండపేట అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తొలి నుంచి నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంతో పాటు ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ జనం మధ్యనే ఉన్నారు. ఇక పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు సైతం నియోజకవర్గం పరిధిలో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాజోలు అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతూనే ఉన్నారు. అలాగే రామచంద్రపురం అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్‌ను ఆ నియోజకవర్గ సమన్వయకర్తగా గత జనవరిలో నియమించారు. ఆయన సైతం నాటి నుంచి ప్రజల్లో చురుగ్గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాపాక వర ప్రసాదరావు సైతం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల బరిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు



రాపాక వరప్రసాద రావు, ఎంపీ అభ్యర్థి



పినిపే విశ్వరూప్, అమలాపురం



పొన్నాడ వెంకట సతీష్ కుమార్, ముమ్మిడివరం



చిర్ల జగ్గిరెడ్డి, కొత్తపేట



తోట త్రిమూర్తులు, మండపేట



గొల్లపల్లి సూర్యారావు, రాజోలు



విప్పర్తి వేణుగోపాలరావు, పి.గన్నవరం



పిల్లి సూర్యప్రకాష్, రామచంద్రపురం

సంక్షేమం, అభివృద్ధి

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో ప్రస్తుత వాతావరణం అధికార పార్టీకి అనుకూలంగా ఉంది. దీనితో ఆ పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి ఓటర్లు పోటెత్తుతున్నారు. ప్రచారానికి అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. ఇళ్లకు వెళుతున్న అభ్యర్థులకు మహిళలు హారతులు పడుతున్నారు. పింఛనుదారులైన వయో వృద్ధులు అభ్యర్థులను విజయోస్తు అంటూ ఆశీర్వచనాలు ఇస్తున్నారు. దీనికి తోడు అభ్యర్థులు సైతం వ్యూహాత్మకంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇళ్లకు వెళ్లి ప్రచారం చేయడం, ప్రచార రథాల మీద తిరగడంతో పాటు వివిధ సామాజిక వర్గాలతో సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలు, వ్యాపారులు, యువతతో సభలు నిర్వహిస్తూ ఓటర్లలోకి చొచ్చుకుపోతున్నారు.

సీఎం జగన్ పర్యటనతో ఉత్సాహం

వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారాం పూరించిన తర్వాత జిల్లాలో రెండుసార్లు పర్యటించారు. కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం మండలం గోపాలపురం నుంచి ఆలమూరు మండలం మడికి వరకు రోడ్ షో చేశారు. అలాగే పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ రెండు సందర్భాలలోనూ ప్రజలు నిప్పులు కురిపిస్తున్న మండుటెండను సైతం లెక్కచేయకుండా జననేత జగన్ కోసం ఎదురు తెన్నులు చూశారు. జగన్‌కు అడుగడుగునా జేజేలు పలికారు. 'నీవే మా నమ్మకం జగన్... మళ్లీ నీవే మా సీఎం' అనే నినాదాలను హోరెత్తించారు.

ప్రచారానికి ఊతమిచ్చిన మేనిఫెస్టో

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ఆ పార్టీకి వరంగా మారింది. అమలు చేయదగ్గ హామీలను ఇవ్వటంతో పాటు వాటిని గతంలో పక్కాగా అమలు చేయడం కలిసి వచ్చిన అంశంగా మారింది. గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేయడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలలో నమ్మకం వచ్చింది. ఇదే విషయాన్ని అభ్యర్థులు, పార్టీ క్యాడర్ ఓటర్లకు చెబుతున్నారు. పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి కార్యకర్తల ద్వారా పంపించి వారికి విడమరిచి చెప్పించే కార్యక్రమాలకు ఆయా అభ్యర్థులు శ్రీకారం చుట్టారు. మరోవైపు టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో ఓటర్లలో నమ్మకం కలిగించలేకపోతుంది.

టీడీపీ, జనసేన డీలా
జిల్లాలో టీడీపీ ఎంపీ అభ్యర్థి గంటి హరీష్, **ఎమ్మెల్యే అభ్యర్థులు** వేగుళ్ల జోగేశ్వరరావు (మండపేట), **వాసంశెట్టి** సుభాష్ (రామచంద్రపురం), **దాట్ల సుబ్బరాజు** (ముమ్మిడివరం), అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం), బండారు **సత్యానందరావు** (కొత్తపేట) సొంత పార్టీతో పాటు మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ అసంతృప్తులతో తలలు పట్టుకుని కూర్చున్నారు. వీరిని అభ్యర్థులుగా ప్రకటించిన నాటి నుంచి సొంత పార్టీలోనూ, జనసేనలోనూ వ్యతిరేకులు పెరుగుతున్నారు. చాలా మంది పార్టీని వీడిపోతున్నారు. టీడీపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట జనసేన చాలా వరకు ఖాళీ అయిపోతోంది. ఇన్‌చార్జులు వెళ్లిపోగా, కార్యకర్తలు సైతం అదే బాట పడుతున్నారు. అమలాపురంలో అయితే టీడీపీ, జనసేన నాయకులు పోటీపడి మరీ పార్టీని వీడుతున్నారు. ఇక జనసేన పోటీ చేస్తున్న పి.గన్నవరం, రాజోలులో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇక్కడ నుంచి పోటీలో ఉన్న గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్‌లకు టీడీపీ నుంచి పెద్దగా సహకారం లేదు. అదే సమయంలో సొంత పార్టీ జనసేన క్యాడర్ అభ్యర్థులు భరించలేని స్థాయిలో ఖర్చు పెట్టిస్తున్నారు. ఖర్చుకు జడిసి ఇక్కడ అభ్యర్థులు ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. అసంతృప్తులను బుజ్జగించడం రోజువారీ వ్యవహారంగా మారిపోయింది. ఈ ప్రభావం ప్రచారంపై పడుతుండడం విశేషం. పోలింగ్ సమయం దగ్గర పడుతున్నా ముమ్మరం ప్రచారం చేయలేక టీడీపీ, జనసేన అభ్యర్థులు పడుతూ లేస్తున్నారు.

పార్లమెంట్‌కు 15 మంది, అసెంబ్లీ స్థానాలకు 91 మంది పోటీ
జిల్లాలో అమలాపురం పార్లమెంట్‌తో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 13వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంటు స్థానానికి 15 మంది, ఏడు అసెంబ్లీలకు 91 మంది పోటీ పడుతున్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు పోటీలో ఉన్న మిగిలిన అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు జరిగిపోయింది. జిల్లాలో ప్రధాన పోటీ అధికార వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేన మిత్రపక్షాల మధ్య నెలకొంది. అమలాపురం ఎంపీ స్థానంతో పాటు మండపేట, కొత్తపేట, రామచంద్రపురం, ముమ్మిడివరం అమలాపురం ఎస్సీ అసెంబ్లీ స్థానాల నుంచి తెలుగుదేశం పోటీ చేస్తుండగా, జనసేన పార్టీ రాజోలు, పి.గన్నవరం ఎస్సీ నియోజకవర్గాల నుంచి బరిలో నిలిచింది.

క్లుప్తంగా

ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల తనిఖీ



ఆసుపత్రిలో అగ్నిమాపక పరికరాలను పరిశీలిస్తున్న విజయలక్ష్మి బృందం

కాకినాడ క్రైం: కాకినాడలోని పలు ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ చేశారు. డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో డీఐవో రత్నకుమార్, ఎస్‌వో విజయలక్ష్మి పర్యవేక్షణలో మూడు రోజుల పాటు నిర్వహించారు. సంజీవని, రవిచంద్ర, బృందావనం, రాఘవ 24, గౌతమి, రమ్య, అరుణ హాస్పిటల్, బెస్ట్ ఆసుపత్రులలో ఈ తనిఖీలు చేసినట్లు విజయలక్ష్మి తెలిపారు. సహాయ గణాంకాల అధికారి వీఎస్ వర్మ, ఉప గణాంకాధికారి గిరి గణేష్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

తుని: స్థానిక జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారని ఎస్సై ఎస్‌కే అబ్దుల్ మారూఫ్ తెలిపారు. బుధవారం అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించామన్నారు. అనకాపల్లి జిల్లా గుల్లిపాడు - నర్సీపట్నం మధ్యలో గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి ఒక వ్యక్తి (సుమారు 35 ఏళ్లు) మృతి చెందాడు. అతడి ఒంటిపై ఎరుపు రంగు కట్ బనియన్, కాఫీ పొడి రంగు ఫుల్ ప్యాంట్ ఉన్నాయి. అలాగే ఉప్పాడ రైల్వే గేటు సమీపంలో పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో సుమారు 22 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. గ్రీన్ కలర్ ఫుల్ హ్యాండ్స్ చొక్కా, జీన్ ఫ్యాంట్ ధరించాడు. రెండు కేసుల్లో మృతుల వివరాలు తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

అమలాపురం రూరల్: దుకాణాలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ జరిగే ఈ నెల 13వ తేదీని సెలవు దినంగా ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్, కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని కోనసీమ జిల్లా సహాయ కార్మిక కమిషనర్ టి.నాగలక్ష్మి తెలిపారు. అన్ని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలన్నారు. కార్మికులు వేతనాల్లో ఈ సెలవుకు సంబంధించి ఎటువంటి తగ్గింపు చేయరాదన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

తొక్కించుకుపోండి.. ఆపేదెవరో చూస్తా..

- టీడీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి వేగుళ్ల అనుచిత వ్యాఖ్యలు
- వైఎస్సార్ సీపీ ప్రచార రథం ఫ్లెక్సీ చించేసిన మద్దతుదారులు
- మెర్నిపాడులో ఉద్రిక్త పరిస్థితులు
- జోగేశ్వరరావు చర్యలతో ఆందోళనకు దిగిన గ్రామస్తులు
- పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు



టీడీపీ కార్యకర్తలు చింపేసిన వైఎస్సార్ సీపీ ప్రచార వాహనం ఫ్లెక్సీ

మండపేట: రౌడీరాజ్యం.. గూండా రాజ్యం అంటూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తన నిజ స్వరూపాన్ని బయట పెట్టారు. మండలంలోని మెర్నిపాడు ఎన్నికల ప్రచారంలో 'ఎదురుగా ఉన్న అధికార పక్షం ప్రచార రథాన్ని తొక్కించుకుపోండి.. ఎవడు అడ్డు వచ్చి ఆపుతాడో నేను చూస్తా' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దీంతో స్థానికులు ఆందోళనకు దిగారు. మండలంలోని మెర్నిపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార రథం ఈ గ్రామంలో తిరుగుతోంది. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వేగుళ్ల జోగేశ్వరరావు ఎన్నికల ప్రచారం కోసం అదే గ్రామానికి వచ్చారు. ఎదురుగా వైఎస్సార్ సీపీ ప్రచార రథం కనిపించడంతో ఆయన విచక్షణ కోల్పోయారు. వాస్తవానికి వేగుళ్ల ప్రచార రథానికి వైఎస్సార్ సీపీ ప్రచార రథం ఏమాత్రం అడ్డుగా లేదు. అయినప్పటికీ కొందరు టీడీపీ కార్యకర్తలు ఆటోపై పడి ఫ్లెక్సీలు చింపివేశారు. అయితే ఆటో డ్రైవర్ స్థానికుడు కావడంతో ఇదేం దౌర్జన్యం అంటూ టీడీపీ కార్యకర్తలను నిలదీశాడు. ఈ దశలో టీడీపీ కార్యకర్తలకు ఆటో డ్రైవర్‌కు మధ్య వాగ్వాదం తలెత్తింది. ఇలాంటి తరుణంలో నాలుగు మంచి మాటలు చెప్పి ఇద్దరినీ శాంత పరచాల్సిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అలా వ్యవహరించలేదు. టీడీపీ కార్యకర్తలను సమర్థిస్తూ 'తొక్కించుకుపోండి.. ఆపేదెవడో నేనూ చూస్తా' అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆటో డ్రైవర్‌కు మద్దతుగా చుట్టుపక్కల వారు టీడీపీ ఎన్నికల ప్రచార రథం ఎదుట ఆందోళనకు దిగారు. 'తొక్కించుకుపోండి మీరూ కూడా మా గ్రామం నుంచి బయటకు ఎలా వెళ్తారో చూస్తాం' అంటూ ఆందోళన వక్తం చేశారు. వివాదం కాస్తా పెద్దది కావడంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మండపేట రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలనూ శాంతింపజేసి, అక్కడి నుంచి పంపించి వేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ తీరుపై మెర్నిపాడు గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రశాంతతకు మారుపేరైన తమ గ్రామంలో గొడవలను రెచ్చగొట్టేలా ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే వేగుళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని చర్చించుకోవడం గమనార్హం.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలులో లేదు

- రాజకీయ దురుద్దేశంతోనే ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారం
- వైఎస్సార్ సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి త్రినాథరెడ్డి



కొవ్వూరి త్రినాథరెడ్డి

రాయవరం: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని, కేవలం ప్రతిపక్ష కూటమి నాయకులు రాజకీయ దురుద్దేశంతో దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొవ్వూరి త్రినాథరెడ్డి అన్నారు. రాయవరం మండలం సోమేశ్వరంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను 1989 నుంచి అమలు చేసేందుకు అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో దీనిని అమలు చేయాలంటూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కూడా ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేయడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం మన రాష్ట్రంపై కూడా ఒత్తిడి తీసుకుని వస్తున్నప్పటికీ, నిరంతరం రైతుల సంక్షేమాన్ని కాంక్షించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించలేదన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు కూడా పత్రికాముఖంగా స్పష్టం చేసిన విషయాన్ని త్రినాథరెడ్డి గుర్తు చేశారు.

ఆదరణ చూసి ఓర్వలేకే..

త్రినాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి బెంబేలెత్తిపోతున్న ప్రతిపక్ష పార్టీ నేతలు కేవలం బురద చల్లే ప్రయత్నాల్లో భాగంగానే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. దీనిని అమలు చేయని విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు అఫిడవిట్ సమర్పించిందన్నారు. ప్రస్తుతం ఈ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కెప్ట్ ఇన్ పెండింగ్‌లో పెట్టిందన్నారు. కార్డు-2 వెర్షన్ అప్‌డేషన్‌లో భాగంగా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఒక మెమోను జారీ చేసిందన్నారు. దాని ప్రకారం 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 135 డాక్యుమెంట్లను ఒక డమ్మీ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రయోగాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారన్నారు. దీని అమల్లో లోపాలను తెలుసుకునేందుకు కేవలం డమ్మీ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పర్చారన్నారు. దీన్ని కూడా ప్రతిపక్ష నాయకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు ముడిపెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. దీనిపై ఫేక్ వీడియోలు సృష్టించి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారన్నారు. రైతులు ఈ విషయాలను గమనించాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాలకు వెల్లడించినట్టుగా కొద్ది రోజుల క్రితం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు. మన రాష్ట్రంలో ఈ చట్టం అమల్లోకి రాలేదని పురందేశ్వరి వెల్లడించిన విషయాన్ని అన్నదాతలు గమనించాలని సూచించారు.

మద్యం అమ్మకాలపై నిరంతర నిఘా

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ సింగ్

అమలాపురం టౌన్: ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ లిక్కర్ గోడౌన్, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల ద్వారా మద్యం అమ్మకాలు, సరఫరా, పారదర్శకంగా జరిగేందుకు పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ సీహెచ్ అజయ్‌కుమార్ సింగ్ తెలిపారు. ఎన్నికల్లో మద్యం సరఫరాను నిశితంగా పరిశీలిస్తూ కంట్రోలు రూమ్‌ల ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో పలు ప్రభుత్వ మద్యం దుకాణాలను బుధవారం పరిశీలించి, రికార్డులను ఆద్యంతం తనిఖీ చేశారు. డిస్టలరీ నుంచి డిపోకు, డిపో నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు, బార్ అండ్ రెస్టారెంట్లకు మద్యంతో వెళ్లే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేశారని, దాని ద్వారా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌తో పాటు విజయవాడలోని తమ శాఖ కమిషనర్ కార్యాలయంలోని కంట్రోలు రూమ్‌కు అనుసంధానం ఉందన్నారు. అమలాపురంలోని లిక్కర్ గోడౌన్, ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను సీసీ కెమెరాలతో వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ చేస్తుందన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్), డ్యూటీ పెయిడ్ లిక్కర్ (డీపీఎల్) నిల్వలపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలపై ఎలాంటి సమాచారం ఉన్నా జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ 91210 71233, 78939 92996 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరు, చిరునామా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

కత్తిమండ ప్రతాప్‌కు కన్నడ పురస్కారం



సఖినేటిపల్లి: ఉయ్యూరువారి మెరక గ్రామానికి చెందిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కన్నడ సాహిత్య సంస్థల ఆధ్వర్యంలోని కవి సామ్రాట్ బిరుదుకు ఎంపికయ్యారు. ఈ మేరకు కన్నడ కవి (కథాబిదు ప్రకాశన పబ్లిషర్స్, కన్నడ) పీవీ ప్రదీప్ కుమార్ నుంచి ఆయన సమాచారం వచ్చింది. ఈ విషయాన్ని ప్రతాప్ బుధవారం విలేకరులకు తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక టీం ద్వారా తెలుగు, కన్నడ భాషల్లో అందిస్తున్న విశిష్ట సాహిత్య సేవలు, అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న సాహిత్య సేవలకు గుర్తింపుగా ద్విభాషా శతాధిక కవి సమ్మేళనంలో భాగంగా కన్నడ సాహిత్య సంస్థలు ఈ పురస్కారానికి తనను ఎంపిక చేశాయన్నారు. హైదరాబాద్‌లోని కర్ణాటక సాహిత్య మందిరంలో ఈ నెల 5వ తేదీన శ్రీశ్రీ కళావేదిక టీం ఆధ్వర్యాన తెలుగు, కన్నడ కవితా గోష్ఠిలో కవి సామ్రాట్ బిరుదును అందుకోనున్నట్టు తెలిపారు.

విద్యా కానుక -5 ప్రణాళికపై సమీక్ష



ఎంఈవోలతో సమీక్షిస్తున్న డీఈవో కమలకుమారి

అమలాపురం టౌన్: జిల్లాలోని పాఠశాలల్లో విద్యా కానుక – 5 అమలు చేసేందుకు సిద్ధం చేసిన ప్రణాళికపై ఎంఈవోలు, జిల్లా విద్యాశాఖాధికారులతో బుధవారం డీఈవో ఎం.కమలకుమారి సమీక్షించారు. అమలాపురంలోని సర్ సీవీ రామన్ స్కూలులో జరిగిన జిల్లా ఎంఈవోల సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ఆయా మండలాలకు సంబంధించి విద్యా కానుక మండల కమిటీల సభ్యులందరికీ ఇండెంట్ వివరాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. విద్యా కానుక వస్తువుల సరఫరా సందర్భంగా స్టాక్ రిసీవింగ్ కమిటీలు డెలివరీ చలానా విధిగా తీసుకోవాలన్నారు. సరఫరాకు వచ్చిన వెహికల్ డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరు, వెహికల్ నెంబర్ రికార్డు చేసుకోవాలన్నారు. విద్యా కానుక యాప్‌లోని డాష్ బోర్డులో సరఫరా అయిన వస్తువుల వివరాలను తెలియపరచాలని, ఎంఈవో లాగిన్‌లో వస్తువుల వివరాలను డిస్‌ప్లే చేయాలని సూచించారు. సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాలో విద్యా కానుక -5 ప్రణాళిక అమలుకు వివిధ దశలలో విద్యాశాఖాధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయన్నారు. సమావేశంలో ఏఎంవో పిల్లి రాంబాబు, ఏపీవో డాక్టర్ ఎంఈకే భీమారావు, ఏఐఎస్‌సీ డి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసుల్లో 12 మంది అరెస్ట్



ముక్కామల చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసి, పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా పోలీస్ అబ్జర్వర్ చంద్రకాంత్

అమలాపురం టౌన్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ, ఎస్ఈబీ, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ నిఘా బృందాలు బుధవారం అక్రమ మద్యం నిల్వలకు సంబంధించి 12 కేసులు నమోదు చేసి, 12 మందిని అరెస్ట్ చేశాయి. జిల్లా ఎస్పీ సుసరాపు శ్రీధర్, ఏఎస్పీ ఎస్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా దాడులు, తనిఖీలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఈ దాడుల వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయం బుధవారం రాత్రి విడుదల చేసిన ఓ ప్రకటనతో వివరించింది.

- జిల్లాలో నమోదైన 12 కేసులకు సంబంధించి అరెస్ట్ అయిన 12 మంది వ్యక్తుల నుంచి 6 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు, 130 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు, 29.61 లీటర్ల ఇండియన్ మేడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు.
- రావులపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.23,100 సీజ్ చేశారు.
- అంబాజీపేట మండలం ముక్కామల సెంటర్‌లో ఏర్పాటైన ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్‌ను జిల్లా పోలీసు అబ్జర్వర్ ఎంవీ చంద్రకాంత్ తనిఖీ చేశారు.
- పి.గన్నవరం సీఐ డి.ప్రశాంత్ కుమార్, ఎస్సైలతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన అదనపు భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

జీజీహెచ్‌లో మత్తు ఇంజెక్షన్ల చోరీ

కాకినాడ క్రైం: మాదక ద్రవ్యాలకు బానిసైన ఓ వ్యక్తి కాకినాడ జీజీహెచ్‌లో హల్‌చల్ చేశాడు. జీజీహెచ్‌లోని క్యాన్సర్ వార్డు నుంచి మంగళవారం సాయంత్రం మత్తు కలిగించే యాంటీహిస్టమైన్ రకానికి చెందిన ఫినిరమైన్ మేలియేట్ 22.5 ఎంజీ/ఎంఎల్ ఇంజెక్షన్లను ఎత్తుకెళుతుండగా విధుల్లో ఉన్న నర్సు పట్టుకున్నారు. వెంటనే ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వారు అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. నగరానికి చెందిన ఈ 40 ఏళ్ల ఈ వ్యక్తి మాదక ద్రవ్యాలకు బానిసయ్యాడు. ఏవీల్ పేరుతో మార్కెట్‌లో లభ్యమవుతున్న ఫినిరమైన్ ఇంజెక్షన్లను కొనుగోలు చేసి, తనకు తానుగా చేసుకుంటూ మత్తులో తూగేవాడు. అయితే వీటికి వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి. దీంతో బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడం కష్టతరమైంది. ఈ నేపథ్యంలో జీజీహెచ్‌లో వార్డులపై కన్నుపడింది. వార్డుల్లో కొన్ని రకాల మందులకు ఎటువంటి భద్రత లేకపోవడం ఈ వ్యక్తికి కలిసొచ్చింది. దీంతో ఆసుపత్రిలో కొన్నాళ్లుగా పలు వార్డుల నుంచి ఈ ఇంజెక్షన్లను దొంగతనం చేసేవాడు. ఎట్టకేలకు క్యాన్సర్ వార్డులో నర్సుఅప్రమత్తంగా వ్యవహరించడంతో పట్టుబడి పోలీసులకు చిక్కాడు. చానాళ్లుగా జీజీహెచ్‌లో ఇలా ఇంజెక్షన్లను చోరీ చేస్తున్నట్టు పోలీసులకు చెప్పాడు. వివిధ కోణాల్లో విచారించిన పోలీసులు ఆ వ్యక్తికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.